Date: 18-05-2026

To

The Commission Secretary,

TGERC, Vidyuth Niyantran Bhvan,

GTS Colony, Kalyan Nagar,

Hyderabad-500045.

తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ రెగ్యులేషన్ కమిషన్ వారు జారీచేసిన నోటిఫికేషన్ ప్రకారం TGRPDCL సంస్థకు విద్యుత్తు పంపిణీ లైసెన్స్ ఇచ్చుటను రద్దు చేయాలని కోరుతున్నాము దానికి గల కారణాలను మరియు అభ్యంతరాలను వివరముగా తెలియపరుస్తున్నాము.

-- ప్రభుత్వ బకాయిల మరియు జనరేటింగ్ సంస్థలకు చెల్లింపుల బదిలీ

-- జి.ఓ.ఎంఎస్.నం.44 లోని టేబుల్-9 ప్రకారం ప్రభుత్వ బకాయిలు మరియు విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు చెల్లించాల్సిన బకాయిలను మొత్తం రైతు విద్యుత్ పంపిణీ సంస్థకు బదిలీ చేయాలని ప్రతిపాదించారు.

-- దీంతో కొత్త విద్యుత్ పంపిణీ సంస్థ ప్రారంభం నుంచే నష్టాల్లో నడిచే సంస్థగా మారుతుంది. ప్రభుత్వ చెల్లింపులు ఆలస్యం అయితే విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు చెల్లింపులు చేయలేని పరిస్థితి ఏర్పడి, వాటి ఆర్థిక స్థితి కూడా దెబ్బతింటుంది.

-- రైతు (మూడవ) విద్యుత్ పంపిణీ సంస్థ ఆర్థిక లేదా కార్యనిర్వాహక వైఫల్యానికి గురైనప్పుడు విద్యుత్ సరఫరా ఎలా కొనసాగిస్తారనే అంశంపై ప్రతిపాదనలో స్పష్టత లేదు.

-- చివరి ప్రత్యామ్నాయ సరఫరాదారు వ్యవస్థ లేకపోవడం ప్రజా ప్రయోజనాలకు మరియు చట్టపరమైన బాధ్యతలకు ప్రమాదకరం.

-- జి.ఓ.ఎంఎస్.నం.44 ప్రకారం వాణిజ్య మరియు పారిశ్రామిక వినియోగదారులను ప్రస్తుతం ఉన్న విద్యుత్ పంపిణీ సంస్థలలోనే ఉంచి, సబ్సిడీ వినియోగదారులను వేరే విద్యుత్ పంపిణీ సంస్థకు మార్చాలని ప్రతిపాదించారు.

-- దీంతో ప్రస్తుతం ఉన్న విద్యుత్ పంపిణీ సంస్థలు అధిక ఆదాయం వచ్చే సంస్థలుగా మారి, ప్రైవేట్ రంగానికి ఆకర్షణీయంగా మారే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఉద్యోగుల్లో ప్రైవేటీకరణపై తీవ్ర ఆందోళన నెలకొంది.

-- మొత్తం 5,22,479 విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు మరియు విద్యుత్ లైన్ల నిర్వహణ కేవలం 2000మంది సిబ్బందితో ఎలా సాధ్యపడుతుంది.

-- రైతాంగానికి ఉచిత విద్యుత్ సరఫరా కోసం అయ్యే ఖర్చులో కొద్దిమొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తున్నది. మిగిలిన మొత్తాన్ని ప్రస్తుత విద్యుత్ డిస్కంలు అనగా TG SPDCL మరియు TG NPDCL సంస్థలు క్రాస్ సబ్సిడీ రూపంలో సద్దుబాటు చేసుకుంటున్నాయి. కానీ ఇప్పుడు ప్రతిపాదించిన TG RPDCL సంస్థకు క్రాస్ సబ్సిడీ ఏ విధంగా సాధ్యపడుతుంది. ఈ భారాన్ని ఎవరు భరించాలి.

-- ప్రస్తుతం వినియోగదారుల బకాయిల్లో అత్యధిక భాగం TG RPDCL సంస్థకు బదలాయించారు. మరియు టీజీ జెన్కో

సంస్థకు TGSPDCL మరియు TG NPDCL సంస్థలు చెల్లించవలసిన 26950 కోట్ల రూపాయలు బదలాయించారు.

-- TG SPDCL & TG NPDCL సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వ శాఖలు చెల్లించవలసిన మొత్తం 45398 కోట్లు. అందులో 35982 కోట్ల రూపాయలు TG RPDCL సంస్థకు బదలాయించారు.

-- కొత్తగా ఏర్పడి ఏ విధమైన లాభార్జన లేకుండా ఉండే TG RPDCL సంస్థకు ఈ బదలాయింపులు పెనుబారంగా మారే అవకాశం ఉన్నది.

-- స్పష్టమైన చట్టబద్ధ హామీలు లేకుండా ఈ భయాలను నిరాధారమని చెప్పలేము. ఇది ఉద్యోగుల విశ్వాసం, పారిశ్రామిక శాంతి మరియు విద్యుత్ రంగ స్థిరత్వాన్ని దెబ్బతీస్తుంది.

-- నష్టాల ప్రమాణాలు మరియు బాధ్యత

-- 11 కేవీ నెట్‌వర్క్‌ను ప్రస్తుతం ఉన్న విద్యుత్ పంపిణీ సంస్థలు నిర్వహిస్తున్న నేపథ్యంలో, మూడవ విద్యుత్ పంపిణీ సంస్థకు అల్ప వోల్టేజ్ స్థాయిలో శక్తి లెక్కింపు జరుగుతుంది.

ఈ పరిస్థితిలో:

- అధిక నష్టాలను ఎవరు భరిస్తారు?
- ఆ నష్టాలను విద్యుత్ చార్జీలలో అనుమతిస్తారా లేదా అనే అంశంపై స్పష్టత లేదు.

-- విద్యుత్ అంతరాయం, వోల్టేజ్ సమస్యలు మరియు అత్యవసర పరిస్థితుల్లో బాధ్యతలు స్పష్టంగా నిర్ధారించకపోతే ఫీల్డ్ స్థాయిలో గందరగోళం ఏర్పడి వ్యవస్థ విశ్వసనీయత దెబ్బతింటుంది.

28-05-2026 వ తేదీన జరగబోయే బహిరంగ విచారణలో పాల్గొని మా యొక్క అభిప్రాయం తెలియజేయడానికి అవకాశం ఇవ్వగలరని కోరుతున్నాను.

**కె. ఈశ్వర్‌రావు**
Phone No.9490098681
Address: S/o K.Subba Rao,
7-145/14, Laxminagar, Simhapuri Colony,
Keesara Mandal
Nagaram, Medchel Dist., Telangana-500083